క్లుప్తంగా

బీజేపీ మండల కార్యదర్శి శ్రీనివాసాచారి సస్పెన్షన్

మాడుగులపల్లి: బీజేపీ మండల కార్యదర్శి చిల కమర్రి శ్రీనివాసాచారిని పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మ కంటి నర్సింహ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ క్రమశిక్షణ చర్యలు ఉల్లంఘిం చడంతోపాటు కొంతకాలంగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుండడంతో జిల్లా అధిష్టానం ఆదేశాల మేరకు అతడిపై సస్పెన్షన్ వేటు వేసినట్లు పేర్కొన్నారు. కాగా.. శ్రీనివాసాచారి త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేర నున్నట్లు తెలుస్తోంది.

ఉచిత వైద్య శిబిరం



గ్రామస్తులకు వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యులు

మిర్యాలగూడ అర్బన్: అల్‌మదీనా చారిటబ ఎల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం మిర్యాల గూడ మండలంలోని జంకుతండాలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మహమ్మద్ సమీదుద్దీన్ గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజే శారు. కార్యక్రమంలో ఆస్పత్రి బృందం నాగ రాజు, రిజ్వాన్, యాస్మిన్, తులసిరాం ట్రస్ట్ సభ్యులు హఫీజ్, రఫియొద్దీన్, హఫీజ్, రఫిక్ ఖాన్, ముస్తఫా, జానిబాబా, ప్రసాద్, నసీర్, జహంగీర్ తదితరులున్నారు.

ఆర్థికసాయం అందజేత

డిండి: మండల కేంద్రానికి చెందిన గాయాల లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఆదివారం డిండి యువత చేయూత ఆధ్వర్యం లో రూ.10 వేల ఆర్థికసాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. వారిలో శ్రీనివాస్‌గౌడ్, ఏటి కృష్ణ, ఎండీ గౌస్, ఖయ్యూం, రమేష్ తదితరులున్నారు.

కొనసాగుతున్న రిలే దీక్ష

పెద్దవూర: మండలంలోని పులిచర్లను మండ లంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ పులిచర్ల మండల సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష కొనసాగుతోంది. ఆదివారం గ్రామంలో ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. పులిచర్లను మండలంగా ఏర్పాటు చేసేదాకా రిలే దీక్షలు కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దేవసాని శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ దాసరిసైద మ్మనాగయ్య, ఉపసర్పంచ్ చిరంజీవి, దేవ సాని పుల్లారెడ్డి, వెంకటయ్య, లక్ష్మణ్, సత్య నారాయణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అండాలు మృతదేహానికి ఎంపీపీ నివాళి

హాలియా: అనుముల మండలంలోని కొత్తరివేని గూడెం గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ పెరిక అండాలు అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎంపీపీ పేర్ల సుమతి ఆదివారం మృతురాలి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. అండాలు మృతదేహానికి నివాళుల ర్పించారు. పరామర్శించిన వారిలో సర్పంచ్ వెంకట్‌రెడ్డి, మండల కోఆప్షన్ షేక్ మున్న, హజారిగూడెం ఉప సర్పంచ్ షేక్ జబీన్ జలీల్, మైనార్టీ మండల ప్రధాన కార్యదర్శి షేక్ జానీ, సీతా నాగరాజు, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

పాఠశాలలను యథావిధిగా కొనసాగించాలి

మిర్యాలగూడ టౌన్: విద్యార్థుల సంఖ్య లేదనే సాకుతో మారుమూల తండాల్లోని ప్రభుత్వ పాఠశాలలను మూసి వేయాలనే ఆలోచనను ఉప సంహరించుకోవాలని బంజారా ఉద్యో గుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోతు దశర థనాయక్ అన్నారు. ఆదివారం మిర్యాలగూడ లోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాల లను మూసివేస్తే బంజారా విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. తండాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపా ధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేయాల న్నారు. సమావేశంలో సంఘం నాయకులు సైదా, మాన్యనాయక్, కృష్ణ, లింగానాయక్, నవీన్ తదితరులున్నారు.

విరాళాల సేకరణకు ప్రార్థనలు

మిర్యాలగూడ టౌన్: మణిపూర్ బాధితుల సహాయార్థంగా విరాళాల సేకరణకు మిర్యాల గూడలోని హౌజ్ ఆఫ్ ప్రేయర్ ప్రార్థనా మం దిరంలో ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మణిపూర్ బాధితులను ఆదుకునేందుకు తమ వంతు సహాయంగా నిత్యావసర సరుకులు, దుస్తులు అందించాలని పాస్టర్ ధీరావత్ హన్యానాయక్ కోరారు. కార్యక్రమంలో పాస్టర్ ధీరావత్ రమాబాయి తదితరులున్నారు.

5న యువజన కాంగ్రెస్ సమావేశం

హాలియా : యువజన కాంగ్రెస్ జిల్లా సమీక్ష సమావేశం ఈనెల 5న నిర్వహిస్తున్నామని జిల్లా అధ్యక్షుడు గౌనీ రాజారమేష్ యాదవ్ తెలిపారు. ఆదివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లా కేంద్రంలోని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహిస్తున్న సమా వేశానికి యువజన కాంగ్రెస్ జాతీయ కార్యద ర్శి సురభి దివేది, రాష్ట్ర ఇన్‌చార్జిలు రమేష్ బాబు, ఖాలీద్, జిల్లా ఇన్‌చార్జి రమేష్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు.

వైభవంగా బోనాలు



మిర్యాలగూడ పట్టణంలోని కలాల్‌వాడలో బోనాలు సమర్పించేందుకు వెళ్తున్న మహిళలు

మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని 6 వార్డు ఇం దిరమ్మ కాలనీలో ఆదివారం బోనాల పండుగ నిర్వ హించారు. కాలనీ మహిళలు ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సాధినేని శ్రవంతిశ్రీనివాస్‌రావు, నక్క శ్రీనివాస్, జంగా లక్ష్మణ్ యాదవ్, పఠాని కృష్ణ, పసుపులేటి రాము, కావలి వెంకన్న, నక్క పాపయ్య, శ్రీనివాస్, కొండల్‌రెడ్డి, సోమిరెడ్డి, ప్రసాద్, సురేష్ తదితరు లున్నారు.

బోనమెత్తిన కలాల్‌వాడ

మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని గాంధీనగర్(క లాల్‌వాడ)లో ఆదివారం బోనాలు నిర్వహించారు. మహిళలు బోనం కుండలను నెత్తిన పెట్టుకొని మేళాతాళాలు, డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా వచ్చి ముత్యాలమ్మ అమ్మవారికి సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పోతురాజుకు ప్రత్యేక పూజలు చేశారు. బోనాలు కావడంతో పట్టణంలోని పలు ప్రాంతాల నుంచి మహిళలు పెద్దఎత్తున తరలివచ్చారు.

చౌడేశ్వరీ తల్లికి, లింగమంతుల స్వామికి బోనాలు

అడవిదేవులపల్లి: అడవిదేవులపల్లి గ్రామంలో ఆదివారం చౌడేశ్వరీ తల్లికి, లింగమంతుల స్వామికి గ్రామస్తులు బోనాలు సమర్పించారు. కార్యక్రమం లో యాదవులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి: మండలంలోని సల్కునూరు గ్రామం లో నూతనంగా ముత్యాలమ్మ, పోతరాజు విగ్ర హాలను ఆదివారం ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఎన్‌బీఆర్ ఫౌం డేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమం లో సర్పంచ్ అంకెపాక రాజు, ఎంపీటీసీ గడ్డం రాములమ్మ, తమ్మడబోయిన రమేష్, తుపాకుల లింగయ్య, బొమ్మగాని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం: మండల కేంద్రంలో ఆదివారం బోనాల పండుగ నిర్వహించారు. గ్రామంలోని మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి గ్రామ దేవతలకు సమర్పించారు. సర్పంచ్ అనుముల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేశారు.



అడవిదేవులపల్లిలో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న మహిళలు



వేములపల్లి: సల్కునూరులో బోనాలతో వెళ్తున్న మహిళలు

నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న పల్లా దేవేందర్‌రెడ్డి

దేవరకొండ: అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 11 నుంచి నిర్వహించనున్న నిరవధిక సమ్మెను జయ ప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నూనె రామ స్వామి కోరారు. ఆదివారం దేవరకొండలో నిర్వ హించిన సమావేశంలో వారు మాట్లాడారు. అంగన్ వాడీలకు కొన్ని సంవత్సరాలుగా టీఏ, డీఏ ఇవ్వడం లేదన్నారు. ఖాళీగా ఉన్న సూపర్‌వైజర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఆన్‌లైన్ యాప్‌లతో అంగన్‌వాడీలు మాన సిక ఒత్తిడికి గురవుతున్నారని, తక్షణమే పనిభారం తగ్గించాలన్నారు. సమావేశంలో అంగన్‌వాడీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎడమ సుమ తమ్మ, జిల్లా అధ్యక్షురాలు వనం రాధిక, శాంతకు మారి, అలమోని మల్లయ్య, శోభ, సుజిత, అను రాధ, నిర్మల, యాదమ్మ, స్వరాజ్యం, రామ, సరిత, రమణ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల అందజేత



ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న కృష్ణకాంత్‌నాయక్



ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకుంటున్న షేక్ మహమ్మద్ అహ్మద్

మిర్యాలగూడ టౌన్: విద్యారంగంతో పాటు సామా జిక రంగాల్లో రాణిస్తున్న మిర్యాలగూడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడి గా పనిచేస్తున్న కొర్ర కృష్ణకాంత్‌నాయక్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఆదివారం నల్లగొండలోని ఎస్వీఆర్ గార్డెన్‌లో పుడమి సాహితీ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పుడమి సాహితీ వేదిక జాతీయ అధ్యక్షుడు చిలుముల బాల్‌రెడ్డి, శ్రీనాథ కవి వారసులు శ్రీనివాస్‌శర్మ, భక్త రామదాసు వారసులు కంచర్ల శ్రీనివాస్‌రావు, కవయిత్రి మొల్ల వారసులు శివ శంక రయ్య, గిడుగు రామ్మూర్తి వారసులు గిడుగు వెంక టనాగేశ్వర్‌రావులు అవార్డు ప్రదానం చేశారు. జన విజ్ఞాన వేదిక ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మిర్యాలగూడకు చెందిన అధ్యాపకుడు సుదర్శన్, బంగారుగడ్డలో గల ఇంగ్లిష్ మీడియం స్కూల్ డైరెక్టర్ షేక్ మహమ్మద్ అహ్మద్ ఉత్తమ ఉపా ధ్యాయ అవార్డు అందుకున్నారు.

సాగర్ ఎడమకాల్వకు నీరు విడుదల చేయాలి



మాట్లాడుతున్న పాల్వాయి రాంరెడ్డి

వేములపల్లి: సాగర్ ఎడమకాల్వకు నీటిని విడుదల చేయాలని రైతు సంఘం మండల కార్యదర్శి పాల్వాయి రాంరెడ్డి అన్నారు. ఆదివారం వేములప ల్లి మండల కేంద్రంలో సీపీఎం కార్యాలయంలో ఆయన మాట్లాడారు. బోరుబావుల కింద సాగు చేసినప్పటికీ వర్షాలు లేనందున భూగర్భజలాలు అడుగంటి వరి పంటలకు నీరందడం లేదన్నారు. రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నార న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎడమ కాల్వకు నీటిని అందించి ఎండిపోతున్న వరిపా లాలకు జీవం పోయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి, నాయకులు చల్లబొట్ల ప్రణీత్‌రెడ్డి, పుట్ట రేణయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

పలు మండలాల్లో భారీ వర్షం



పెద్దవూర: అలుగు పోస్తున్న పెద్దవూర చెరువు

పెద్దవూర: మండలంలో శనివారం రాత్రి భారీ వర్షం కురిసింది. చెరువులు, కుంటలు నిండి అలుగులు పోశాయి. ఈ ఏడాదిలో ఇదే భారీ వర్షమని మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పెట్టుబడులు కూడా వస్తాయో రావో అన్న అనుమానంతో ఉన్న రైతులకు ఈ వర్షంతో కొంత ఊరట లభించింది. మండల కేంద్రం నుంచి పర్వేదుల వెళ్లే రోడ్డుపై చిన్నవాగు కల్వర్టుపై నుంచి మోకాళ్ల లోతులో ప్రవ హించింది. పోతునూరు–పులిచర్ల ప్రధాన రహ దారిపై సైతం పోతునూరు సమీపంలో ఉన్న కల ర్వర్టుపై నుంచి నడుము లోతులో వరద నీరు ప్రవ హించింది.

లోతట్టు ప్రాంతాలు జలమయం

మాడుగులపల్లి: మాడుగులపల్లి, వేములపల్లి మం డలాల్లోని చాలా గ్రామాల్లో శనివారం రాత్రి నుంచి ఆదివారం తెల్లవారుజాము వరకు మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలు జలమ యమయ్యాయి. వరి పొలాలు, పత్తి, మెట్ట పం టల్లోకి వరద నీరు చేరింది.



బట్టుగూడెంలో పత్తిచేనులో నిలిచిన వర్షం నీరు



తిమ్మారెడ్డిగూడెం శివారులోని ఫీడర్ చానల్ నుంచి చిన్న చెరువులోకి వెళ్తున్న వరద నీరు

గొల్లగూడెంలో బొడ్రాయి ప్రతిష్ఠ



బోనాలు సమర్పిస్తున్న మహిళలు

మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని గొల్లగూడెంలో ఆదివారం బొడ్రాయి ప్రతిష్ఠా మహోత్సవం ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ గురువు కేశవస్వామి, బ్రహ్మశ్రీ దత్తాత్రేయచార్యులు గణపతి పూజ, యాగ శాల ప్రవేశం తదితర పూజలు జరిపించారు. మహిళలు ముత్యాలమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించారు. మిర్యాల గూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, స్థానిక కౌన్సిలర్ చల్లా నాగమ్మ, పీఏసీఎస్ చైర్మన్ బంటు శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు మన్నెం లిం గారెడ్డి, మెరుగు సంజీవ్, చల్లా వెంకన్న ప్రత్యేక పూజలు చేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నాగార్జునసాగర్: నిరుపేదలకు సీఎం సహాయ నిధి వరంలా మారిందని ఆప్కాబ్ మాజీ చైర్మన్ యడవె ల్లి విజయేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సాదం సంపత్‌కుమార్ అన్నారు. నందికొండ మున్సిపాలిటీకి చెందిన కిన్నెర వేదవ్ అనారోగ్యం తో ఆస్పత్రిలో చికిత్స పొందాడు. ఈమేరకు ఆయ నకు మంజూరైన రూ.1.50లక్షల చెక్కును ఆదివారం బాధితుడి తల్లి లక్ష్మమ్మకు అందజేశారు.

నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలి

మిర్యాలగూడ అర్బన్: పెరిగిన నిత్యావసర సరు కుల ధరలు తగ్గించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ అన్నారు. ఆదివారం మిర్యాలగూడ మండలంలోని తక్కెళ్లపహాడ్‌లో చేప ట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వీరెపల్లి వెంకటేశ్వర్లు, చౌగాని సీతారాములు, చౌగాని వెంకన్న, గజ్జి శేఖర్ తదిత రులున్నారు.

ఘనంగా పెద్దమ్మ పండుగ

దేవరకొండ: దేవరకొండ పట్టణంలో ఆదివారం యాదవ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, నక్క వెంకటేష్‌యాదవ్ తదితరులున్నారు.

రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు

కొండమల్లేపల్లి: 25వేల పోస్టులతో మెగా డీఎస్సీని ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ఆదివారం కొండమల్లేపల్లి చౌరస్తా వద్ద రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ ఆర్టీ సెల్ తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ ఎండీ ఖదీర్ మాట్లాడుతూ ఎన్నికల కోసమే నామమాత్రంగా 5వేల పోస్టులతో నోటిఫికేషన్ విడుదల చేయడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ విద్యారంగానికి దీటుగా ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాల న్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌యాదవ్, మంగ్య నాయక్, రాము, తుకారాం, అంజి, కృష్ణ, నాగేంద్ర బాబు, గోపి, మహేశ్, శివ తదితరులు పాల్గొ న్నారు.

సమాజ సేవతోనే మనిషికి తృప్తి



బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందజేస్తున్న పాండురంగారెడ్డి

హాలియా: సమాజ సేవతో మనిషికి ఎంతో తృప్తి, ఆనందం కలుగుతుందని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ వైష్ణవి బిల్డర్ బుసిరెడ్డి పాండురం గారెడ్డి అన్నారు. ఆదివారం అనుముల మండలం లోని వీర్లగడ్డతండా, పుల్లారెడ్డిగూడెం, ఆంజనేయ తండా గ్రామాలకు చెందిన ఏడు నిరుపేద కుటుం బాలకు రూ. 5వేల చొప్పున బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి ఆర్థికసాయం అందజే శారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో ఆర్థికం గా వెనుకబడిన నిరుపేద కుటుంబాలు, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు, గిరిజను లు, వికలాంగులు, అనాథలు, వృద్ధులకు ×బుసిరెడ్డి ఫౌండేషన్¿ అండగా నిలుస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తిరుమలగిరి వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచ్‌లు పమ్మి జనార్దన్‌రెడ్డి, శాగం శ్రవణ్‌కుమార్‌రెడ్డి, నరేష్ నాయక్, ప్రభావతి, సం జీవరెడ్డి, ఉప సర్పంచ్ మట్టపల్లి ప్రదీప్‌రెడ్డి, నం దికొండ 9వ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ, తిరు మలనాథ ఆలయ చైర్మన్ బుర్రి రాంరెడ్డి, నాగేండ్ల కృష్ణారెడ్డి, శివానందరెడ్డి, వెంకట రమణారెడ్డి, వెం కటేశ్వర్లు ఉన్నారు.

అర్హులందరికీ ‘గృహలక్ష్మి’ వర్తింపజేయాలి



కుక్కడం గ్రామంలో దరఖాస్తుదారుడి ఇంటిని పరిశీలిస్తున్న సీపీఎం మండల నాయకులు

మాడుగులపల్లి: ఇళ్లు లేని నిరుపేదలందరికీ ప్రభు త్వం గృహలక్ష్మి పథకాన్ని వర్తింపజేయాలని సీపీ ఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం మాడుగులపల్లి మండలంలోని కుక్కడం గ్రామంలో ఆ పార్టీ నాయకులతో కలిసి ఇళ్లు లేని నిరుపేదల వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం కింద ఇళ్ల నిర్మాణానికి ఆర్థికసాయం కోసం గ్రామానికి చెందిన 200 మంది దరఖాస్తు చేసుకుం టే అధికారులు అర్హులను ఎంపిక చేయకుండా అధికార పార్టీ నాయకుల అనుయాయులు, కార్యక ర్తలకు కేటాయించారని ఆరోపించారు. అర్హులను ఎంపిక చేయకుంటే సీపీఎం తరఫున పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకుడు పాల్వాయి రాం రెడ్డి, నాయకులు మునగాల నారాయణరెడ్డి, పం డగ నాగయ్య, బొంగర్ల వెంకటయ్య, ఊరిబండి నరే ష్ పాల్గొన్నారు.

డ్రైయినేజీలో చేరిన గుర్రపుడెక్క తొలగింపు



14వ వార్డులోని ప్రధాన నాలాలో గుర్రపుడెక్కను తొలగిస్తున్న జేసీబీ

మిర్యాలగూడ టౌన్: పట్టణంలో శనివారం అర్ధ రాత్రి నుంచి ఆదివారం తెల్లవారుఝాము వరకు కురిసిన వర్షానికి చెరువులోకి భారీగా నీరు చేరింది. దీంతో హనుమాన్‌పేట నుంచి చెరువులోకి వెళ్లే మురుగునీటి కాలువలో బురద, గుర్రపుడెక్క చేరిం ది. దీంతో 14వ వార్డులోని ఎస్సీ కాలనీ, షాబున గర్ చివరి ప్రాంతం, శ్మశాన వాటిక వరకు నీరు చేరింది. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ఆయా ప్రాంతాలను పరిశీలిం చారు. ప్రధాన నాలాలోని బురద, గుర్రపుడెక్కను జేసీబీల సాయంతో తొలగింపచేశారు. ఆయన వెం ట ఉబ్బపల్లి మధుసూదన్‌రావు, దుర్గారావు, అఖిల్, తౌఫిక్, లోకేష్, జలీల్, గంధం రవి తదితరు లున్నారు.

కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు నమోదు శిబిరం



సూచనలు చేస్తున్న తహసీల్దార్

కొండమల్లేపల్లి: కొండమల్లేపల్లి జెడ్పీ ఉన్నత పాఠశా లలో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరం కొనసాగు తోంది. నూతన ఓటరు నమోదుకు ఫారం- 6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ దివ్యా రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ బీఎల్‌వోలకు పలు సూచనలు చేశారు. ఆమె వెంట బీఎల్‌ఓలు జ్యోతి, శోభ, వెంకటమ్మ, లక్ష్మణ్ తదిత రులున్నారు.

జీఓ 46ను రద్దు చేయాలి



ధర్నా చేస్తున్న కానిస్టేబుల్ అభ్యర్థులు

మిర్యాలగూడ అర్బన్: జీఓ నంబర్ 46 కారణంగా రూరల్ కానిస్టేబుల్ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఈ జీఓను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈమేరకు కానిస్టేబుల్ అభ్యర్థులు ఆదివారం మిర్యాలగూడ ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మీదుగా అమర వీరుల స్థూపం వరకు ర్యాలీ నిర్వహించారు. అనం తరం డీఎస్పీ కార్యాలయానికి చేరుకుని డీఎస్పీ వెం కటగిరికి వినతిపత్రం అందజేశారు. అభ్యర్థులు మాట్లాడుతూ జీఓ ప్రకారం హైదరాబాద్ జిల్లా వారికి 90మార్కులు వచ్చినా జాబ్‌కు అర్హత ఉం టుందని, మిగిలిన జిల్లాల్లో 130 మార్కులు రావాలన్నారు. 2016, 2018 మాదిరిగానే పోస్టుల భర్తీ చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఫయాజ్, రమే ష్, దుర్గా, శివ, విజయ్, దేవ్‌సింగ్, మహేందర్, ప్రవీణ్ తదితరులున్నారు.

అసంపూర్తిగా ఫీడర్‌చానల్ నిర్మాణం

- భూసేకరణ చేయకపోవడంతో నిలిచిన పనులు
- ప్రారంభమే కాని చెక్‌డ్యాం నిర్మాణం
- కాల్వ పూర్తయితే పది గ్రామాలకు సాగునీరు



పోచంపల్లిలో అసంపూర్తిగా ఉన్న ఫీడర్ చానల్

గుర్రంపోడు: మండలంలోని పోచంపల్లి గ్రామ చెరు వులోకి నీరు వచ్చేలా చేపట్టిన ఫీడర్ చానల్ పనులు దశాబ్దకాలంగా నిలిచిపోయాయి. పది గ్రామాలకు ప్రయోజనం కలిగించే ఫీడర్‌చానల్ భూసేకరణ జర గక అర్ధాంతరంగా నిలిచినా అధికారులకు పట్టింపు లేకుండాపోయింది. గతంలో జిల్లాలోనే అత్యధిక విస్తీర్ణంలో పండ్లతోటలు ఉన్న గ్రామంగా పోచంప ల్లికి గుర్తింపు ఉంది. ప్రస్తుతం తోటలన్నీ ఎండి పోయి తీవ్ర కరువు ప్రభావిత గ్రామంగా ఉంది. దీంతో శాశ్వత కరువు నివారణకు ఫీడర్‌చానల్ పూర్తి చేయాలని పలుమార్లు అధికారులను కోరినా ఫలితం లేదని గ్రామస్తులు వాపోతున్నారు.

దశాబ్దకాలంగా నిలిచిన నిర్మాణం

వర్షాకాలంలో జీవనదిలా పారే శశిలేటి వాగుపై పోచంపల్లి గ్రామం ఎగువన నర్సింహులుగూడెం వద్ద వాగుపై చెక్‌డ్యాం నిర్మించి ఫీడర్‌చానల్ ద్వారా చెరువుల్లోకి వాగు నీటిని మళ్లించేందుకు 2012లో రూ.2 కోట్ల నిధులు మంజూరు చేశారు. పోచంప ల్లితోపాటు వట్టికోడు, కస్తాల చెరువులను నిం పడం ద్వారా పరిసర గ్రామాల్లోనూ శాశ్వత నీటి వనరులను అభివృద్ధి చేయొచ్చని భావించారు. భూసేకరణ జరగకపోవడంతో కంట్రాక్టర్ అతిక ష్టం మీద ఎనిమిది కిలోమీటర్ల ఫీడర్‌చానల్‌ను తవ్వాడు. రైతుల అభ్యంతరాలతో ఈపనులను నిలిపివేశాడు. అధికారులు కూడా కంట్రాక్టర్ చేసిన పనులకు బిల్లులు చెల్లించి మళ్లీ పట్టించు కోలేదు. అయితే ఇంతవరకు చెక్‌డ్యాం నిర్మాణం ప్రారంభమే కాలేదు.

అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం

ఫీడర్‌చానల్ నిర్మాణాన్ని పూర్తి చేయడంలో అధికారుల నిర్లక్ష్యంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అప్పట్లో మిషన్ కాకతీయ పనులను పర్యవేక్షిస్తున్న నీటిపారుదల శాఖ అధికారులకు గ్రామస్తులు పలుమార్లు విన్నవించుకున్నా ఏ పథకం కింద మంజూరు చేశారో తమకు తెలియదనే సమాధానమే వచ్చింది. ఫీడర్‌చానల్‌ను పూర్తి చేయించాలని గతంలో కలెక్టర్‌కు వినతిపత్రాలు సమర్పించారు.

ఫీడర్‌చానల్ తవ్వకం పూర్తి చేయాలి



ఏఎమ్మార్పీ ఎగువన కరువు సమస్యను ఎదుర్కొనే పోచంపల్లి గ్రామంలో ఈ ఫీడర్ చానల్ పూర్త యితే చెరువులు నిండి సాగునీరు అందుతుం ది. భూసేకరణ జరగక తీసిన కాల్వను అక్కడ క్కడ పూడ్చేసుకుంటున్నారు. తక్షణమే నిధులు కేటాయించి టెండర్ పిలిచి పనులు పూర్తి చేయాలి. కాల్వ నిర్మాణం పూర్తయితేనే ఎక్కువ విస్తీర్ణం ఆయకట్టు పరిధిలోకి వస్తుంది.

– గుత్తా తిరుమల్‌రెడ్డి, సర్పంచ్, పోచంపల్లి

గతంలోనే ప్రతిపాదనలు



ఫీడర్ చానల్ పూర్తి చేసేం దుకు గతంలోనే అవసర మైన నిధుల కోసం ప్రతిపా దనలు పంపాం. ఇటీవల ఏఎమ్మార్పీ విభాగంలోకి చిన్ననీటి వనరులను విలీనం చేసినందున కాల్వకు సంబంధించిన ఎలాంటి సమాచారం లేదు. భూసేకరణకు నిధులు మంజూరు కాక పోవడంతో కాల్వ పనులు నిలిచిపోయాయి.

– శ్రీనివాసరావు, పీఆర్ ఏఈ